రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## 14న రాజీవ్ స్వగృహ భూముల ప్రత్యక్ష వేలం

### - జిల్లా కలెక్టర్ నిఖిల



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

రాజీవ్ స్వగృహ భూముల ప్రత్యక్ష వేలం ఈనెల 14న ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు. శుక్రవారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రీ బిడ్డింగ్ సమావేశంలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారంలో 3.5 ఎకరాలు, ఆలంపల్లిలో 15 ఎకరాల స్థలాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యక్ష వేలం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అహ్లాద పరిసరాలు, ఎలాంటి చిక్కులు లేని ఓపెన్ ల్యాండ్‌ను సొంతం చేసుకునేందుకు ప్రజలు ఎక్కువ మొత్తంలో వేలం పాటలో పాల్గొని స్థలాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో తక్కువ ధరకు స్థలం లభించదని అన్నారు. ఇట్టి స్థలంలో ఇప్పటికే 40 ఫీట్ల రోడ్లు ఉన్నాయని, ఇట్టి రోడ్లు 60 ఫీట్లకు పెంచడం జరుగుతుందన్నారు. విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. వేలం పాటలో వ్యక్తులతో పాటు సంస్థలు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు జిల్లా కలెక్టర్ వికారాబాద్ పేరున రూ. 10 వేలు ధారావత్తు సొమ్మును డీడీ రూపంలో అందజేయవలసి ఉంటుందని అన్నారు. ఒక డీడీకి ఒకరిని మాత్రమే వేలం పాటలో పాల్గొ ఎటకు అ ఎమతించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి స్థలాలకు ఎకరానికి రూ. 55 లక్షలుగా ప్రభుత్వం ధర నిర్ణయించడం జరిగిందని, వేలం పాటను రూ. 55 లక్షల నుండి ప్రారంభించి అంతకన్నా ఎక్కువగా పాట పాడిన చివరి వ్యక్తికి స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. వేలం పాటలో పాడిన పాట ప్రకారమే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి, తహసీల్దార్ వాహెదా ఖాతూన్, డీపీఓ భీమయ్య, రాజీవ్ స్వగృహ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఏజియం బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## బృహత్ పల్లె ప్రకృతి వనం నర్సరీని సందర్శించిన ఎంపీడీవో

**కొత్తూర్, నవంబర్ 11, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. శరత్‌చంద్రబాబు సందర్శించారు. శుక్రవారం సిద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనం, గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించారు. బృహత్ పల్లె ప్రకృతి వనంలో వెలసిన గడ్డిని తొలగించి రోజు నీళ్లు పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా నర్సరీలో కూడా రోజు నీళ్లు పట్టాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో నర్సింలు, పంచాయతీ కార్యదర్శి ఎండి. గౌస్ ఉన్నారు.



పల్లె ప్రకృతి వనం నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బంధీ చర్యలు

### -రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్
### -మేడ్చల్ జిల్లాను సందర్శించిన వైనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 11, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల్లో పకడ్భంధీగ నిర్వహించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కీసర ఆర్డీఓ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా నమోదు ప్రక్రియ విచారణ జరుగుతున్న తీరుతో పాటు ఇప్పటి వరకు ఎన్ని అప్లికేషన్లు వచ్చాయని వివరాలను ఆయన విచ్చేసి అడిగి తెలుసుకున్నారు. అయితే మేడ్చల్ జిల్లాకు తొలిసారిగ విచ్చేసినందున జిల్లా కలెక్టర్ హరీశ్, ఆర్డీఓ రవి, అధికారులు వికాస్‌రాజ్‌కు ఘనంగ స్వాగతం పలికారు. ఈ సందర్భంగ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగ ఎన్నికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ధరఖాస్తులు అందినవి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 1అక్టోబరు 2022న పబ్లికేషన్స్ వచ్చినట్లు ఓటర్ల నమోదుకు ఈ నెల 7వ తేదీ చివరి గడువుగా ఉండగ కీసర రెవెన్యూడివిజన్‌లో మొత్తం 2,814మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు అందులో 2,441మంది డైరక్టుగా, 373మంది ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు వివరించారు. దీంతో పాటు ఈ నెల 19న విచారణ, డ్రాఫ్టులు, 23వ తేదీ వరకు ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని, డిసెంబరు 9వ తేదీన ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు మార్పులు, చేర్పులు ఉంటే క్లైయిమ్స్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబరు 25న ఓటర్ల జాబితాను డిస్పోజల్‌చేయటంతో పాటు డిసెంబరు 30వ తేదీన చివరి జాబితాను విడుదల చేయటం జరుగుతుందని ఆయన వివరించారు. మూడు ఉమ్మడి జిల్లాలకు మొత్తం 19మంది రెవెన్యూ డివిజన్ల అధికారులు (ఆర్డీఓలు) ఏఈఆర్‌ఓలుగా నియమించటం జరిగిందన్నారు. దీంతో చేపట్టాల్సిన విధులు, బాధ్యతలను అప్పగించామని వికాస్‌రాజ్ తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ఉపాధ్యాయులు తప్పకుండ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల జాయింట్ సిఇఓ రవికిరణ్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్, డిఇఓ విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ఘట్‌కేసర్, కీసర తహసీల్దార్లు విజయలక్ష్మి, గౌరవత్సల, తదితరులు పాల్గొన్నారు. అధికారులు పనితీరుపట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి 33జిల్లాలో తొలిసారిగ మేడ్చల్ జిల్లాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ సందర్శించటం జరిగిందన్నారు.



మేడ్చల్ జిల్లాలోని కీసర ఆర్డీఓ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా నమోదు ప్రక్రియ వివరాలను తెలుసుకున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీశ్, ఆర్డీఓ రవి ల దృశ్యం

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### -నిందితులపై కేసులు నమోదు
### -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి



స్వాధీనం చేసుకున్న అక్రమ రేషన్ బియ్యం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని భారీ మొత్తంలో పట్టుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....జిల్లా టాస్క్ ఫోర్స్ టిమ్ ఇంచార్జీ ఎం .వెంకటేశంకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మరియు పెద్దేముల్ ఎస్ వారి సిబ్బందితో కలిసి పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం గల బోలెరో వాహనం కెఎ 32 సి 0901ను పట్టుకోవడం జరిగిందని ఆ వాహన యాజమాని ప్రేమసింగ్ డ్రైవరు సంతోష్, నర్సింగ్‌లను అదుపులోకి తీసుకుని 30క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి నిందితులను విచారించగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హోతి గ్రామానికి చెందిన యండి జాకీర్ అలీకి అమ్మడానికి తీసుకెళుతున్నామని చెప్పారని వెంటనే పోలీసులు జహీరాబాద్‌లో జాకీర్ అలీ ఇంటికి వెళ్లి చూడగా అక్కడ మరో ఒక డిసిఎం టిఎస్ 12 యుడి 0590లో 270 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యాన్ని గుర్తించారని పేర్కొన్నారు. వెంటనే జాకిర్ అలీని అదుపులోకి తీసుకొని విచారించగా తాను అక్రమ రేషన్ బియ్యాన్ని వైద్యనాత్, జహాంగీర్‌లకు అమ్మడానికి తీసుకువెళుతున్నానని తెలిపారని మొత్తం 300 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని ,ఒక బొలెరో ,డిసిఎంను సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరిగిన అక్రమ వ్యాపారాలు జరిగిన ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేరాలకు పాల్పడే వారిపట్ల సస్పెక్ట్ షీట్‌లు ఓపెన్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అదే విధంగా మళ్లీ మళ్లీ నేరాలకు పాల్పడితే వారిపైన పిడి యాక్ట్ కూడా పెట్టడం జరుగుతుందని అసాంఘిక కార్యకలాపాలలో ఎవరు ఉన్న ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. కేసును ఛేదించిన టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశం, కరణ్ కోట్ ఇన్స్‌పెక్టర్ రాంబాబు, పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్ ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది రమేశ్, సురేష్, బాలు, శివ కుమార్, రాంచెందర్, రమేష్‌లకు రివార్డును అందజేశారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం

### -ఎక్కడ పనిచేసినా మంచి పేరును గుర్తింపును పొందాలి
### -మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్
### -బదిలీ అయిన జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్‌కు వీడ్కోలు సభ



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బదిలీ అయిన జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్‌కు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో సన్మానించిన జిల్లా కలెక్టర్ హరీశ్, పాల్గొన్న నూతన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, ఎక్కడ పనిచేసినా, ఏ ప్రాంతానికి బదిలీపై వెళ్లినా తమకంటూ ఓ మంచి పేరును, ఒక గుర్తింపును సంపాదించుకోవాలని అపుడే ప్రజలు, అధికారులు ఎల్లపుడు గుర్తించుకుంటారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసి బదిలీ అయిన జాన్‌శ్యాంసన్‌కు బదిలీ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. బదిలీ అయిన అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్‌ను, కొత్తగా అదనపు కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన అభిషేక్ ఆగస్త్యను జిల్లా కలెక్టర్ హరీశ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించిన జాన్‌శ్యాంసన్ ప్రజా సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకునే వారని ప్రశంసించారు. బదిలీపై వెళ్లిన చోట కూడ వారి కంటూ మంచి గుర్తింపును తెచ్చుకోవాలని ప్రజలు గౌరవిస్తారని అన్నారు. ప్రజా సమస్యలను తీర్చటంలో శ్యాంసన్ పేరు సంపాదించారని సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ పనిచేసినా మంచి పేరు తెచ్చుకుంటే చిరస్థాయిగ అందరిలో నిలిచి ఉంటారని అన్నారు. బదిలీపై వెళ్లిన శ్యాంసన్‌ను, బదిలీపై జిల్లాకు వచ్చిన అభిషేక్ ఆగస్త్య లను కలెక్టర్‌తో పాటు పలువురు పూలమాలలతో సత్కరించి మెమొంటోలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, జడ్పీసిఇఓ దేవసహాయం, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హైటెన్షన్ టవర్ల బోల్టులు విప్పిన అగంతకులు

### -సకాలంలో గుర్తించిన అధికారులు
### -తప్పిన పెను ప్రమాదం





**మేడ్చల్, నవంబర్ 11. ప్రభాతవార్త ః**

హైటెన్షన్ విద్యుత్ టవర్ల నట్‌బోల్టుల విప్పిన ప్రమాదాన్ని అధికారులు పసిగట్టి అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ సమీపంలోని కండ్లకోయ గ్రామ శివారులో గల శ్రీనివాస్ మూర్తితో ఇతరుల భూమిలో ఏర్పాటు చేసిన ఈహెచ్‌టీ (హైటెన్షన్ విద్యుత్) టవర్లకు నష్టపరిహారం చెల్లించాలని వారి న్యాయవాది బి వి రావు ద్వారా నోటీసు అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు సంబందిత టవర్లను పరిశీలించడానికి వెళ్లారు. ఓఆర్ఆర్ సమీపంలోని గలమేడ్చల్= గజ్వెల్ డీసీ ఫీడర్‌లోని 220 కేవీ టవర్, మేడ్చల్=గుమ్మడిదల ఫీడర్‌లోని 132 కేవీ టవర్ల బేస్ క్లిట్‌లు, ప్లేట్లు, నట్ బోల్టులు, వాషర్‌లో పాటు విప్పి ఉన్నట్లు గమనించారు. దీంతో వీటితో పాటు చుట్టుపక్కల ఉన్న టవర్‌ను కూడ పరిశీలించి బాగున్నట్లు అధికారులు గుర్తించారు. తీసివేసిన భాగాల్లో ట్రాన్స్‌కో అధికారులు తాత్కాలికంగా మరమత్తులు చేపట్టారు. కాగా టవర్లను మోస్తున్న కీలకమైన భాగాలు బేస్ క్లిట్‌లు, ప్లేట్‌ల బాగాలు తీసివేయడంతో ఈ క్షణంలో నైనా ఔటర్‌రింగురోడ్డుపై టవర్లు కూలిపోయే ప్రమాదం ఏర్పడేది. ఓఆర్ఆర్ పక్కనే ఈ టవర్లు ప్రమాదవశాత్తు కూలిపోయి ఉంటే ఔటర్ రింగురోడ్డు పై ప్రయాణించే వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలు కోల్పోయే పెను ప్రమాదానికి దారి తీసే అవకాశం ఏర్పడేది, టవర్లు కూలిపోయి ఉంటే సమారు 15 మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయేదని, దానిని పునరుద్దరించడానికి సుమారు 15 నుండి 20 రోజుల సమయం పట్టేదని అధికారులు పేర్కొన్నారు. అధికారులు ఆదిలోనే గుర్తించడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా ఈ సంఘటన పరిస్థితులు ఆదారంగా భూమి యజమానులు ఎ. శ్రీనివాస మూర్తి, కె. శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరి కొంతమందరు ఈ చర్యకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా హవనపూజలు

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో వాసుదేవ మూలమంత్ర హవనము ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవస్థాన ఆవరణలో వంశపారంపర్య ధర్మకర్తలు అంబారిపేట వంశస్థుల కుటుంబసభ్యులు వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య హవనం కొనసాగిస్తున్నారు. గురువారం సాయంత్రం విష్వక్సేన ఆరాధన, పుణ్యహావాచనం, అంకురార్పణ చేయగా శుక్రవారం ఉదయం బాలభోగం, అగ్నిప్రతిష్ట, వాసుదేవ మూలమంత్రంజపం, సుదర్శన నారసింహ హవనము, కుంకుమార్చన, లఘుపూర్ణాహుతి, నివేదన శాత్తుమురై, మూతమంత్ర హవనము నిర్వహించారు. యజ్ఞ మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేశారు. ధర్మకర్తలు అంబారిపేట బుచ్చమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, బదరీనారాయణాచార్యులు, వేణుగోపాలాచార్యులు, ఏవిఎల్ఎన్. చార్యులు, రాంప్రసాద్, వరదరాజులు, నారాయణాచార్యులు, రాజగోపాలాచార్యులు, మురళీమోహనాచార్యులు, మురళీ తదితరులు పాల్గొన్నారు.



హవన పూజలు నిర్వహిస్తున్న ధర్మకర్తలు

## మోడీని అడ్డుకుంటే... టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకుంటాం

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి - షాద్‌నగర్ బిజెపి విలేకరుల సమావేశం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి.

**షాద్‌నగర్, నవంబర్ 11, (ప్రభాతవార్త) :**

రాష్ట్రంలో ఏర్పాటు అయిన ఎరువుల కర్మాగారాం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రాభించడానికి రాష్ట్రానికి వస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడీని అధికార టీఆర్ఎస్ పార్టీ, వామపక్ష పార్టీలు అడ్డుకోవాలని చూడటం చాలా సిగ్గుచేటాని, నరేంద్రమోడీని అడ్డుకుంటే ప్రతి గ్రామంలో అధికార టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ పార్టీ అడ్డుకుంటుందని బీజేపీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బీజేపీ పార్టీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడానికి దేశ ప్రధాని వస్తుంటే స్వాగతం పలకాల్సింది పోయి అడ్డుకుంటామని చెప్పడం టీఆర్ఎస్ పార్టీ, వామ పక్షాలకే చెల్లిందని, దేశంలో ఇలాంటి పరిస్థితి ఏ రాష్ట్రంలో లేదని వారు మండి పడ్డారు. రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభిస్తే లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని, రైతులకు ఎరువులు లభిస్తాయి కాని ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ, రాష్ట్ర అభివృద్ధిని అడ్డు కుంటున్నారని వారు మండి పడ్డారు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, వామపక్షాలకు మంచి దోస్తీ కుదిరిందని, అందుకే వామ పక్షాలు కేసీఆర్ చెప్పినట్లు ఆడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీని అడ్డుకుంటే ప్రతి గ్రామంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఇతర ప్రజాప్రతినిధులను బీజేపీ అడ్డుకుంటుందని ఆయన హెచ్చరించారు. అనంతరం నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ఎరువుల పరిశ్రమ ప్రారంభం అయితే 20 లక్షల మెట్రిక్‌టన్నుల ఎరువులు అందుతాయని ఈ కర్మగారాన్ని 6,300 కోట్లతో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. మోడీ ప్రభుత్వం వచ్చాక ఎనిమిదేళ్లలో దేశ్యాప్తంగా 8కోట్ల మందికి ఇల్లు ఇచ్చామని సీఎం కేసీఆర్ మాత్రం ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడ ఇవ్వలేదంటు ఆయన ఆరోపించారు. నియోజక వర్గంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు విషయంలో ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా మంత్రులను నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. మోడీ పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలను మధ్యాహ్నం మూడు గంటలకు ఇదే ఫంక్షన్ హాల్‌లో భారీ ఎల్ఈడీ స్ర్కీన్ ద్వార వీక్షించేలా ఏర్పాట్లు చేస్తు న్నామని, రైతులు, ప్రజలందరు బారీగా తరలి వచ్చి విక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అందెబాబయ్య, దేపల్లి అశోక్‌గౌడ్, కక్కు నూరు వెంకటేష్‌గుప్త, కిరణ్‌గౌడ్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్టలో 13న కార్తీకమాస వనభోజనాలు

### -ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**కీసర, నవంబరు 11, ప్రభాతవార్త**

కార్తీకమాసంను పురస్కరించుకుని కీసరగుట్టలో ఈ నెల 13వ తేదీన ఆదివారం రోజున సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బిజెపి కుటుంబ సభ్యుల వనభోజనాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున కీసరగుట్టను కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం కీసరగుట్టను ఆయన సందర్శించి ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం విచ్చేశారు. అయితే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఐదు నియోజకవర్గాల బిజెపి కుటుంబ సభ్యులకు వనభోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో కేంద్ర పర్యాటక, ఈశాన్య అభివృద్ధి శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పాల్గొననున్నారు. దీంతో కీసరగుట్టలో పెద్ద ఎత్తున ఆదివారం జరిగే వనబోజన కార్యక్రమానికి ఏర్పాట్లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్వయంగా విచ్చేసి పరిశీలించారు. వనభోజన ఏర్పాట్లకు సంబంధించి అన్ని సిద్ధం చేస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విచ్చేయటంతో మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, నాయకులు అమరం మోహన్‌రెడ్డి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కంభం లక్ష్మారెడ్డి, మెట్టు కృష్ణ, సంపత్‌గౌడ్ పాల్గొన్నారు.



కీసరగుట్టలో ఆదివారం వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నందున ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సందర్శించిన దృశ్యం, పాల్గొన్న బిజెపి నాయకులు

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు ముహూర్తం

**-తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు**



హకీంపేట్,సింగాయిపల్లిలో సిసి రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన చేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,కౌన్సిలర్ సురేశ్, నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 11, ప్రభాతవార్త :**
హకీంపేట్, సింగాయిపల్లి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు శంకుస్థాపనలు చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 8,9వార్డులలో 10లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణంకు ఆయన కౌన్సిలర్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుతో పాటు కౌన్సిలర్ కె.సురేశ్, మున్సిపల్ బిసి సెల్ అధ్యక్షులు నిమ్మల రాజుయాదవ్, 9వవార్డు అధ్యక్షులు నర్సింగ్‌రావు, వి.బిక్షపతి, ఆనంద్, గోపాల్, హరి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



జంగయ్యగౌడ్ మృతికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

**యాచారం, నవంబర్ 11 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామానికి చెందిన టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఉడతల జంగయ్యగౌడ్ మృతి చెందడంతో శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కోరంగి యాదయ్య, నాయకులు ఒరుగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

**కొడంగల్,నవంబర్ 11ప్రభాతవార్త**
జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలోని జీసీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రదానోపాధ్యాయులు టి.రాములు మాట్లాడుతూ... అబ్దుల్ కలాం సేవలను కొనియాడుతు విద్యార్దులకు విపులంగా వివరాంచారు.ఈ సందర్బంగా పాఠశాల విద్యాకమిటి చెర్మేన్ అజ్మతుల్లాఖాన్ విద్యార్దులు ఉపన్యాసాలు వింటూ ఇటీవల కిడ్నాప్‌తో హత్యకు గురై మృతిచెందిన తన కుమారుడు రజాఖాన్‌ను గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు అబ్దుల్‌హక్‌తో పాటు అంగన్‌వాడీ టీచర్‌లు,సీఆర్పీ జమీరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్‌ను కలిసిన ఘట్‌కేసర్ నాయకులు



ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సన్మానిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** గోషామహల్ శాసనసభ్యులు రాజాసింగ్‌ను శుక్రవారం ఘట్‌కేసర్ మండల బిజెపి నాయకులు కలిశారు. పీడీ చట్టం కింద గత రెండు నెలలకు పైగా చర్లపల్లి జైలులో ఉన్న రాజాసింగ్‌కు హైకోర్టు షరతులపై బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదల అయ్యారు. ఈమేరకు ఘట్‌కేసర్ మండలానికి చెందిన బిజెపి నాయకులు హైదరాబాద్ దూలిపేట్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా మునుగోడు ఉప ఎన్నికలపై రాజాసింగ్ వారితో చర్చించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అంకుశాపూర్ మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, ఎదులాబాద్ గ్రామ వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు బసవరాజు తదితరులు ఉన్నారు.

## విద్యావలంటీర్లకు వేతనాలు అందజేత

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యావాలీంటర్లకు జేసీఎస్ఎస్ సభ్యులు వేతనాలు అందజేశారు. పాఠశాలలో 6, 7, 8 తరగతుల్లో హిందీ, తెలుగు టీచర్ల కొరత ఉందని ప్రధానోపాధ్యాయురాలు అనిత చేసిన విజ్ఞప్తి మేరకు మాజీ సర్పంచ్-జనచైతన్యసేవా సమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్ ఇద్దరు విద్యావాలీంటర్లను నియమించుకుంటే వేతనాలు చెల్లిస్తామని వాగ్దానం చేశారు. ఈమేరకు జేసీఎస్ఎస్ సభ్యులు ప్రతినెలా ఇద్దరు వీవీలకు రూ.7 వేల చొప్పున వేతనాలు అందజేస్తున్నారు. శుక్రవారం జేసీఎస్ఎస్ సభ్యులు రాజబోయిన రాంచందర్, నాంపల్లి సంతోష్‌లు ఏడు వేయిల చొప్పున ఇద్దరు వీవీలు జూవేదబేగం, సౌందర్యజ్యోతిలకు రూ.14,000లు చెల్లించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం.అనిత, జనచైతన్యసేవాసమితి ప్రధానకార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, కంది సాయిరాం, టీచర్లు పాల్గొన్నారు.



విద్యావాలీంటర్లకు వేతనాలు అందజేస్తున్న రాంచందర్, సంతోష్

## కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న హరివర్ధన్‌రెడ్డి

**కీసర, నవంబరు 11, ప్రభాతవార్త**
కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని కార్తీకమాసం సందర్భంగ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి విచ్చేసి దర్శించుకున్నారు. శుక్రవారం కీసర మండలం కీసరగుట్టను ఆయన సందర్శించి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. కీసర కాంగ్రెస్ కమిటీ వారి పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హరివర్ధన్‌రెడ్డి విచ్చేసి దర్శించుకున్నారు. స్వామి వారికి పూజలు చేసి అభిషేకం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉమాపతిశర్మ వేదపండితులతో హరివర్ధన్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆశీర్వచనం ఇప్పించారు. ఈ సందర్భంగ హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ,బి బ్లాక్‌ల అధ్యక్షులు, గ్రామ, మండల, మున్సిపల్, మున్సిపల్ కార్పోరేషన్ల పార్టీ అధ్యక్షులు, పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు, కమిటీల అధ్యక్షులు నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు పలువురు పాల్గొన్నారు.



కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామినిదర్శించుకున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు

## యాంకి గ్రామంలో వ్యక్తి దారుణ హత్య

**-వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో ఘటన**
**-హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పరిగి డీఎస్పీ**

**దౌల్తాబాద్,నవంబర్ 11,ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామంలో శుక్రవారం కొత్తకాపు హన్మంతురెడ్డి(57)అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు.పరిగి డీఎస్పీ కరుణ సాగర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామ శివారులో కొత్తకాపు హన్మంతురెడ్డి(57) అనే వ్యక్తి మృతిచెందాడన్నారు.మృతుడు కొస్గి మండలం హనుమన్‌పల్లి గ్రామం నుండి గత 25 సంవత్సరాల క్రితం యాంకి గ్రామానికి వచ్చి 6ఎకరాల 30 గుంటల భూమి కొనుగోలు చేసి అక్కడే స్థిరపడ్డారు.ఈయనకు భార్య,కుమారుడు,ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.మృతుడు హన్మంతురెడ్డి గురువారంరోజు రాత్రి 9గంటలకు భోజనంచేసి తన ఇంటినుండి పొలానికి వెళ్లాడు.ఉదయం 10 గంటలకు మృతుడి పొలంపక్కనే ఉన్న కృష్ణరెడ్డి అనే వ్యక్తి తనపొలానికి వెళ్ళాడని, పొలంలో విగతజీవిగా పడివున్న హన్మంతురెడ్డిని గమనించిన కృష్ణరెడ్డి వెంటనే హన్మంతురెడ్డి కుటుంబ సభ్యులకు మరియు గ్రామస్తులకు,పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన హన్మంతురెడ్డి వివరాలను స్థానిక ప్రజలను మరియు సమాచారం ఇచ్చిన వారిని హత్య ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. మృతుడికి భూతగాదాల కారణంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అయితే పొలంలో ఉన్న మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు జిల్లాలోని తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతుడి కూతురు మంజుల ఫిర్యాధు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. కొడంగల్ సీఐ శంకర్,స్థానిక దౌల్తాబాద్ ఎస్సై రమేష్‌కుమార్,కొడంగల్ ఎస్సై రవిగౌడ్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ ఖాజా హసన్ బస్‌రి జాతర ఉర్సు ఉత్సవాలు



నాగసాన్‌పల్లి పీర్ల గుట్టులో జాతరలో నిండిఉన్న దుకాణలు,

**కోట్‌పల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త;**
కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గుట్టలో ఘనంగా హజ్రత్ ఖాజా హసన్ బస్‌రి పీర్ల జాతర ఉర్సు ఉత్సవాలు జరిగాయి,ఈ జాతర ఉత్సవాలో చుట్టు పక్క గ్రామాలు మోత్కుపల్లి, నాగసాన్‌పల్లి, బీరోల్, కరీంపూర్, జిన్నారం, ఎన్నారం, పుల్‌మద్ది,మదన్‌పల్లి, తదితర గ్రామాల నుంచి భక్తులు పోట్టెతారు. జాతరల్లో ఉత్సవాల్లో చిన్నారులు యువకులు, అందరు పాల్గోని పీర్లకు మొక్కులు తిర్చుకున్నారు.జాతరకు దుకాణలతో నిండి ఉన్నాయి. ఈనెల 9న నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం శుక్రవారం చివరి రోజు ముగియడంతో భక్తులతో నిండి కిక్కరించాయి,

### ఉపాధి హామీ పనులను గుర్తించడానికి గ్రామసభలు

**-పంచాయతీ కార్యదర్శి రాజేందర్**

**కొల్చారం, నవంబర్ 11 ప్రభాతవార్త:** 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులను గుర్తించడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాజేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాయినిజలాల్‌పూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉపాధి హామీలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను గుర్తించడానికి సర్పంచి కర్రె లచ్చయ్య ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహిం చారు. సభలో ఉపాధి హామీలో చేపట్టే నాలుగు రకాల పనులను గుర్తిం చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో కూలీలకు పనులు గుర్తించడానికి గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కర్రె సంజీవులు, పెంటప్ప, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### మౌలానా అజాద్‌కు ఘన నివాళులు

**నర్సాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో మాజీ విద్యాశాఖ మంత్రి మహ్మద్ మౌలానా ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మురళీయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ల కు దూరంగా ఉండి క్రమశిక్షణ, పట్టుదలతో మంచిగా చదువుకోవాలన్నారు. అంతకుముందు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్, కౌన్సిలర్లు గోద రాజెందర్, సురేశ్, ప్రిన్సిపాల్ సంగమేశ్వర్, న్యాయవాది జాఫర్‌అలీ, నాయకులు కొత్త శ్రీనివాస్‌గుప్త, సురేగౌడ్, పాల్గొన్నారు.

### విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**వెల్దుర్తి, నవంబర్ 11 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఎక్స్‌క్యూటీవ్ శ్రీనివాస్, జీఎం ఆర్ పోచంపల్లి హైవే సిబ్బంది నాగేశ్వరరావు, నారాయణరావులు వర్క్ బుక్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. శుక్రవారం రామాంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1-5 తరగతి విద్యార్థులకు రూ. 6 వేల విలువైన వర్క్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మ కనువెలికి తీయడానికి ఈ పుస్తకాలు ఎంతో దోహద పడతాయని వారు అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, ఉపాధ్యా యులు ఉదయశ్రీ, శాంతిలు జీఎంఆర్ఎస్ సంస్థ వారిని అభినందించారు.

#### అభివృద్ధి చెందుతన్న వృద్ధి సామర్థ్యంలో పెట్టుబడికి అవకాశం

నాగారం నవంబర్11,ప్రభాతవార్త : ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లలో ఒకటైన కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ ,ఈక్విటి మరియు ఈక్విటి-సంబందిత సాధనాలలో ప్రధానంగా పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటి స్కీమ్ అయిన కెనరా రోబెకో మిడ్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది.మిడ్-క్యాప్ కంపెనీల ,ఐదేళ్లు మరియు అంతకంటే ఎక్కువ కాల వ్యవధిలో మూలధన ప్రశంసలను ఉత్పత్తి చేసే లక్ష్యంతో కెనరా రోబెకో మిడ్ క్యాప్ ఫండ్ యొక్క కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) నవంబర్11 నుండి 25న ముగుస్తుందని వెల్లడించింది.

## పశువులకు టీకాల పంపిణీ

**మెదక్, నవంబర్ 11, ప్రభాతవార్త:** పశువులకు లంపి వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి గీతామాలిక సూచిం చారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. లంపి వ్యాధి దోమలు, పిడుదులు ఈగల ద్వారా వ్యాప్తి చెందుతుందని, వ్యాధి సోకిన పశువుల్లో రోగ నిరోధక శక్తి తగ్గిపోయి బలహీన పడుతాయని, చర్మంపై మచ్చలు ఏర్పడి తీవ్ర జ్వరం వస్తుందన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పర్యవేక్షించి పశువులకు లంపి వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివకుమార్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### దరఖాస్తులకు గడువు పొడిగింపు

**మెదక్, నవంబర్ 11, ప్రభాతవార్త:** దూరవిద్యలో పది, ఇంటర్ చదవాలనే విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని చిన్నశంకరం పేట ఓపెన్ స్కూల్ కన్వీనర్ విశ్వనాథచారి ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను ప్రభుత్వం ఈ నెల 21వ తేది వరకు పొడిగించిందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇదే చివరి అవకాశం అని, ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతుల పక్షాన మోడీకి స్వాగతం

**రామాయంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభోత్సవం, జాతికి అంకితం చేయ నున్న ప్రధాని నరేంద్రమోడీకి రైతుల పక్షాన స్వాగతంతో పాటు ధన్యవా దాలు తెలుపుతున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. శుక్రవారం ఉదయం మోడీ చిత్రపటానికి రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేయి ఎకరాల విస్తీర్ణంలో 6,338 కోట్ల రూపాయలతో రామగుండం ఎరువుల కర్మాగారంను ప్రారంభోత్సవంతో జాతికి అంకితం చేయనున్నారన్నారు. అంతేకాకుండా తెలంగాణలో రూ. 9,500 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. యూరియా, అమోనియం, పాస్పేట్ వంటి వ్యవసాయ ఎరువులను రైతులకు సబ్సిడీతో ఇవ్వటం, రైతుల ఆర్థికప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రైతులకు మేలు చేసే ప్రబుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, 2వ వార్డు కౌన్సిలర్ సుందర్‌సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్‌చారి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు కటికె కార్తిక్, మైనారిటి మోర్చా అధ్యక్షుడు ఎండి. జహీర్, ఎస్‌టి మోర్చా అధ్యక్షుడు భాస్కర్ నాయక్‌లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

### రైతులు నష్టపోకూడదనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**శివ్వంపేట, నవంబర్ 11 ప్రభాతవార్త:** రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో సిఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పీఏ సీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మగ్ధూంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు లావణ్యామాధవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్‌గుప్త మాట్లాడుతూ గిట్టుబాటు ధరను కల్పించి గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోడీ తెలంగాణ వడ్లను కొనుగోలు చేయమని చెప్పినప్పటికీ రైతులు ఆగం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మగ్ధూంపూర్ సర్పంచి సోము అశోక్, శివ్వంపేట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ పెంటాగౌడ్, సీఈవో మధు యాదవ్, దంతాన్‌పల్లి ఉప సర్పంచి నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాస్, కత్తి గిరిబాబు, డీలర్ జగన్‌రెడ్డి, పోచాగౌడ్, జ్యోతి, సింహం తదితరులు పాల్గొన్నారు.

### బర్ధీపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టేక్మాల్,నవంబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బర్ధీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పిఎ సియస్ డైరెక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగానే రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను కోనుగొల కేంద్రాలు ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయసుధవిష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపి, ఆదర్శరైతు గోపాల్‌రెడ్డి, విష్ణు, రంజిత్‌రెడ్డి, మాణయ్య, అంజయ్య, దుర్గేష్, మల్లేశం, సత్యంలు తదితరులున్నారు.

#### ఆరోగ్య సేవలను బలోపేతం చేయడమే లక్ష్యం

శామీర్‌పేట నవంబర్11,ప్రభాతవార్త : ఆరోగ్య సేవలను అగ్రగామిగా అందిస్తున్న ప్రిస్టిన్ కేర్ తన విస్తరణకు ప్రణాళిక రూపొందించుకోగా 2023చివరికి దేశంలో 300ఆసుపత్రులు మరియు 100క్లినిక్‌లను చేర్చుకోనుంది.ఈ విస్తరణతో తన నెట్‌వర్క్‌లో ఆసుపత్రులను 500కు మరియు క్లినిక్‌లను 150కు పెంచుకోనుంది.ప్రస్తుతం ప్రిస్టిన్ కేర్ శస్త్ర చికిత్స కేంద్రాలు ప్రముఖ టైయర్ 1,టైయర్ 2 నగరాలైన హైదరాబాద్,బెంగళూరు, తిరువ నంతపురం తదితర నగరాలలో ఉన్నాయి.సాదారణ శస్త్రచికిత్స ఆప్తమాల జీ,ఇఎన్‌టి,యూరాలజీ ,గైనకాలజీ తదితర 12 శస్త్రచికిత్సల విభాగాల్లో కంపెనీ పని చేస్తుండగా దంత వైద్య విభాగానికి తన సేవలను విస్తరించే ఆలోచనను కలిగి ఉంది. హర్‌సిమర్‌బిర్ సింగ్ మాట్లాడుతూ...ఆరోగ్య సేవల వ్యవస్థలో లోతుగా చేరుకునేందుకు దేశవ్యాప్తంగా మా ఉనికిని బలో పేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

### ఏబీఆర్‌ఎస్‌ఎమ్ 8వ జాతీయ మహాసభలకు హాజరైన తపస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 11 ప్రభాతవార్త:** బెంగళూర్‌లో జరుగుతున్న అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్‌ఎస్‌ఎమ్) 8వ జాతీయ మహాసభలకు తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్‌లు హాజరయ్యారు. ఈ సమావేశాలు ఈ నెల 11, 12, 13వ తేదీలలో మూడు రోజుల పాటు జరుగుతాయని, ఇండియా టు భారత్ అను నినాదంతో నూతన జాతీయ విద్యా విధానం అమలు ఆవశ్యకత, సీపీఎస్ విధానం రద్దు, మాతృ భాషలో బోధన వంటి అనేక విషయాలపై చర్చిస్తారని, ఈ సమావేశాలకు దేశంలోని 28 రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, దేశంలోని ప్రఖ్యాత విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్లు కలిపి మూడు వేల మంది వరకు పాల్గొంటారని జెడ్డి ఎల్లం తెలిపారు.

### విద్యార్థినులకు షీ-టీంపై అవగాహన

**పాపన్నపేట, నవంబరు 11, ప్రభాతవార్త:** మండలంలోని కుర్తివాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం షీ-టీంపై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, వ్యక్తుల అపహరణ, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, అమ్మాయిలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ-టీం విభాగం ఎస్ఐ మల్లయ్య, సిబ్బంది గంగమణి, విజయ్, ఇసాక్, ఉపాధ్యాయులు భూలిబాయి, శ్యామ్, నాగభూషణం, నరేందర్, వెంకటేశం, మనోహర్, స్వరూపరాణి, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

#### మరింత ఎక్కువ మంది చేరవేయడమే లక్ష్యం

నాగారం నవంబర్11,ప్రభాతవార్త : కూ యాప్ నాలుగు ప్రత్యేకమైన కొత్త ఫీచర్లను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది.ఇప్పుడు పది ప్రొఫైల్ చిత్రాలను అప్లోడ్ చేయడానికి కూలను సేవ్ చేయడానికి ,కూలాను షెడ్యూల్ చేయడానికి మరియు డ్రాఫ్ట్‌లను సేవ్ చేయడానికి యూజర్లకు అనుమతిస్తుంది.కూ ఇటీవల 50మిలియన్ల డౌన్‌లోడ్ క్రాస్ చేసింది.ఇది ప్రపంచానికి అందుబాటులో ఉన్న రెండవ అతిపెద్ద మైక్రో -బ్లాగ్ ఫ్లాట్ ఫాంగా నిలిచింది.10భాషలలో ప్రదర్శించబడుతుంది.అయితే ఇప్పుడు ప్లాట్‌ఫాం మరింత ఎక్కువ మంది ప్రపంచ ప్రేక్షకులను ఆహ్వానిస్తుంది.భాష మొదటి విధానం చుట్టూ నిర్మించబడి ఉన్న ప్లాట్‌ఫాంగా కూ యొక్క లక్ష్యమని వెల్లడించింది.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**దౌల్తాబాద్,నవంబర్ 11,ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అధికారులు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మండల ఎంపీపీ విజయ్‌కుమార్ అధ్యక్షతన జరగాల్సి న సమావేశం కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన సర్వసభ్య సమావేశం సభకు హాజరుకాలేదు.ఆ స్థానంలో మండలంలోని గోకఫస్లవాద్ ఎంపీటీసీ కేశవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు.సమావేశంలో వ్యవసాయ,విద్యుత్,ఆర్డబ్ల్యూఎస్,అంగన్‌వాడి,రెవెన్యూ మరియు 1098 బాల కార్మికులపై,ఈజీఎస్,మండల మహిళ సమాఖ్య తదితర శాఖలపై సభ్యులు సభలో చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ తిరుమల స్వామి,ఎంపీఓ రవీందర్,సూపరిండెంట్ రాజమల్లయ్య,ఏపీఎం సాయన్న,ఏపీఓ రజినికాంత్,జడ్పీటీసీ కోట్ల మహిపాల్,కోఆప్షన్ మెంబర్ జాకీర్‌అలీ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భూములను ఇతరులకు పట్టా చేయడంపై రైతుల ఆగ్రహం

**-తహసీల్దార్‌పై దాడి**

**మర్పల్లి నవంబర్ 11 ప్రభాతవార్త:**
తరతరాల నుంచి తమ వారసత్వంగా వస్తున్నా భూములను కొందరు అక్రమంగా విక్రహిస్తే పట్టా ఏలా చేశారనీ మర్పల్లి మండలం గుండ్లమర్పల్లికి చెందిన రైతులు శుక్రవారం నాడు మర్పల్లి తహాశిల్దార్ కార్యాలయానికి వచ్చి తహాశిల్దార్‌ను ప్రశ్నించారు.తమకేమి తెలుసని స్లాట్‌బుకైంది. కాబట్టి తను పట్టా చేశాననీ తహాశిల్దార్ వివరించగా సదరు వ్యక్తి ఆగ్రించి తహాశిల్దార్ పై దాడి చేయగా తహాశిల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.గుండ్లమర్పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 54,60లో 32 ఎకరాల భూమి ఉంది ఆ గ్రామానికి చెందిన 6 గురు రైతులు ఆభూమిసాగు చేసుకుని జీవిస్తూన్నారు.ఇటీవల ధరణి రావడంతో గతంలో ఉన్న రైతుపేరునా కొత్త పాసుబుక్‌లు వచ్చాయని ఆరైతులు ఇతరులకు ఆభూమిని అమ్మగా ఇటీవల మర్పల్లి తహాశిల్దార్ కార్యాలయంలో భూమిపట్టా మార్పిడి జరిగింది.ఏలా పట్టా మార్పిడి చేశారనీ రైతు లక్షణ్ తహాశిల్దార్ ను ప్రశ్నించారు. మాటా మాటా పెరుగడంతో ఆగ్రహించిన రైతు దాడికి పాలుపడగా తహాసీల్దార్ శ్రీధర్ ఫిర్యాదు మెరకు మర్పల్లి పోలీసులు రైతులను అదుపులోకి తీసుకున్నారు.

## అదనపు కలెక్టర్లకు చైర్‌పర్సన్ సన్మానం



బాధ్యతలు స్వీకరించిన ఏసీ అభిషేక్‌అగస్త్య, బదిలీపై వెళ్తున్న ఏసీ జాన్‌శ్యాంసన్‌లను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని యాదవ్, కమిషనర్ వేమనరెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా శుక్రవారం అభిషేక్‌అగస్త్య బాధ్యతలు స్వీకరించగా ఘట్‌కేసర్ మునిసిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కమీషనర్ వేమనరెడ్డిలు కలిశారు. అంతాయిపల్లి సమీపంలోని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో వారు నూతన అదనపు కలెక్టర్ అగస్త్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేశారు. ఈసందర్భంగా బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డి.జాన్‌శ్యాంసన్‌ను కూడా శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధికి సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా యుబిఐ వ్యవస్థాపక దినోత్సవం

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం 104వ పౌండేషన్ డే ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మూడు బ్రాంచ్‌లలో అధికారులు, సిబ్బంది యూబిఐ వ్యవస్థాపక దినోత్సవంలో భాగంగా కేక్ కట్ చేసి వినియోగదారులకు తినిపించుకున్నారు. శతాబ్దంకు పైగా యూబిఐ అందిస్తున్న సేవలను తెలియజేశారు. యూబిఐ వ్యవస్థాపకులు సేత్ సీతారాం పోద్దార్, ఆంధ్రాబ్యాంకు వ్యస్థాపకులు భోగరాజు పట్టాబి సీతారామయ్య, కార్పొరేషన్ బ్యాంకు వ్యవస్థాపకులు ఖాన్‌బహుదూర్ హాజీ అబ్దుల్లాహాజీ కాసిం సాహెబ్ బహుదూర్‌ల చిత్రపటాలకు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. మేనేజర్లు వివేక్‌కుమార్,విక్రాంత్, రఘు, సిబ్బంది వంశీ కృష్ణ, భాను చంద్రిక, సంధ్యారాణి,సూర్యకళ, వినియోగదారుడు సార శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ యుబిఐలో పౌండేషన్‌డే వేడుకలు

### మోడీ పర్యటనను అడ్డుకుంటాననడం సిగ్గుచేటు

**నర్సాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**
సిఎం కెసిఆర్ ప్రధాని నరేంద్ర మోడి పర్యటనను అడ్డుకుంటామనడం సిగ్గుచేటని బిజెపి నాయకులు విమర్శించారు. శుక్రవారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నర్సాపూర్ తాలూకా ఇంచార్జి సింగాయిపల్లి గోపి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని తిరిగి ప్రారం భించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని అడ్డుకోవాలని సిఎం కెసిఆర్ పిలుపునివ్వడం చేటన్నారు. అభివృద్ధికి సహకరించాల్సి న ముఖ్యమంత్రి అడ్డు కోవాలనుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు ప్రధాన మంత్రి పర్యటను అడ్డుకోవాలనిచూస్తే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, కార్యకర్తలును అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that **Sri.SANGEM YADAIAH S/o. Sri. SANGEM GHENNAIAH** aged about 33 years, Occ. Farmer, R/o.H.No.1-88, Vitaipally village, Amangal Municipality, Ranga Reddy District, Telangana State., has approached the Maredpally Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the furute Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. SANGEM YADAIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

A1l that the Piece and Parcel of the House No.2-2/9, (PTIN No.1204200100), admeasuring 148 Sq.Yds., in Gramakantam, in which the plinth area of RCC Roofling is about 260 Sft., and which the plinth area of ACC Roofing is about 1080 Sft., Block No.02, Situated at Vitaipally Village, Amangal Municipality, Ranga Reddy District, Telangana State and bounded by: **NORTH:** Baddi Laxmamma House, **SOUTH:** 24' Feets Colony Road, **EAST:** Seri Sandu 5 Feet, **WEST:** Sangem Mallesh House.

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39, **Cell: 9346666438.**

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల సంక్షేమానికి కృషి

**-చైర్మన్ చంద్రారెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ**



మున్సిపాలిటీలో కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న నాయకుల దృశ్యం

**నాగారం నవంబర్11,ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సిఎం రిలీఫ్ చెక్కులను చైర్మన్ చంద్రారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, నాయకులు శ్రీధర్, నిమ్మల శ్రీను, పాషాబాయ్, శ్రీకాంత్ యాదవ్, పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**తలకొండపల్లి నవంబర్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన రైతులు పాతవత్ దాసు, జరుపుల భిక్ష గాజుల అశోక్, మోక్తాల వెంకటయ్య, కంఠం సురేందర్‌ల వరి ,వేరుశనగ, పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. రైతులు ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ గ్రామ రైతులు సభ్యుడి చంద్రయ్య, గాజుల శ్రీశైలం, గాజుల వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సాయం



**తలకొండపల్లి నవంబర్11,ప్రభాతవార్త :** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తోడ్పటును అందిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పుల్ సింగ్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ దేవాలయం కొరకై గత నెలలో సర్పంచ్ లలిత రాజు నాయక్, గ్రామ నాయకులు, పెద్దలు స్థలదాత బిక నాయక్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్‌ను కలవడంతో ఆయన వెంటనే స్పందించి గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికై అన్ని విధాల సహకరిస్తానని గ్రామ సర్పంచ్ లలిత రాజుకి హనుమాన్ దేవాలయ అభివృద్ధికి మూడు లక్షల రూపాయలను ప్రకటించింది. అందులో భాగంగా శుక్రవారం మొదటి విడత ఒక లక్షల రూపాయలును ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా రాజు నాయక్, ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, మ్యాక భరత్ రెడ్డి, బొల్లం శివ కొండల్ రమేష్ జగన్, మల్లయ్య, గ్రామ పెద్దలు బిక్య నాయక్, వెంకటేష్, పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి నవంబర్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 63పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల సాకలి శీను తండ్రి వీరయ్య ఇంటి స్లాబ్ నిర్మాణానికి కావల్సిన సిమెంట్, సికులు ,కంకరను ఇప్పించారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నం మోహన్ రెడ్డి, మనోహర్ ,నాయకులు బోదాసు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 11,(ప్రభాతవార్త):** గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం గ్రామంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయములోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. రాబోచే రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీసీ సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, పురుశోత్తంరెడ్డి, రఘు, బాబర్‌ఖాన్, నర్సింహులు, షానుపాషా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిరావుపూలేను స్మరించుకోవాలి

**శంకర్‌పల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :** బీసీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహాత్మాజ్యోతిరావుపూలేను స్మరించుకోవడం అభినందనీయమని అరెకటిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్‌పల్లి అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మణిగార్డెన్ ఎండీ రజనిశ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో జ్యోతిరావుపూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ....శంకర్‌పల్లిలో ప్రతినెల ఆయనను స్మరించుకుని కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పండిత్‌రావు, ప్రేమ్‌కుమార్‌గౌడ్, సజ్జత్ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాజ్యోతిరావుపూలేను నివాళులర్పిస్తున్న నాయకులు

# యాచారం నుండి కందుకూరు రోడ్డు విస్తరణకు మోక్షం



రోడ్డు విస్తరణ పనులకు కొలతలు వేస్తున్న ఆర్అండ్‌బి ఏఈ శ్రీహరి

**యాచారం, నవంబర్ 11 ప్రభాతవార్త**

ఎంతో కాలంగా వేచి చూస్తున్న యాచారం - కందుకూరు రోడ్డు విస్తరణకు త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు మండల ఆర్అండ్‌బి ఏఈ శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం రోడ్డు విస్తరణ పనులకు నివేదిక పంపినట్లు తెలిపారు. యాచారం నుండి మీర్‌ఖాన్‌పేట వరకు 12 కిలోమీటర్ల మేర రూ. 88.50 కోట్ల నిధులతో 66 ఫీట్ల రోడ్డు నంది వనపర్తి నుండి మేడిపల్లి వరకు ఐదు కిలోమీటర్ల మేర రూ. 44 కోట్లతో నిర్మాణ పనులు అతి త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా జాప్యం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ రోడ్ల నిర్మాణంతో నందివనపర్తి, యాచారం, మొగుళ్లవంపు, నజ్దిక్ సింగారం గ్రామాల్లో భూములకు మహర్ధశ కలగనున్నట్లు పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే రోడ్డుకు ఇరుపక్కల ఉన్న భూములకు రూ. 1.55 కోట్ల నుండి 2 కోట్ల వరకు ధర పలుకుతున్న విషయం అందరికీ తెలిసిందే. రోడ్డు విస్తరణ పనులు జరిగి రోడ్డు పూర్తి అయితే ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి రెక్కలు వచ్చినట్లు అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోని అత్యంత రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగిన గ్రామంగా నంది వనపర్తి అని వ్యాపారస్తులు గుర్తిస్తున్నారు. మిర్ఖాన్‌పేట మొదలు యాచారం వరకు రోడ్డుకు ఇరువైపులా గల వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారుతున్నాయి. రోడ్లతోనే గ్రామాలకు మహర్ధశ రానున్నట్లు పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని స్థానిక గ్రామస్తులు అందరూ కోరుతున్నారు. యాచారంలో రోడ్డు విస్తీర్ణంలో తొలగించబడే గృహవాసులు అనిశ్చితికి గురవుతున్నారు. అక్కడ ఇక్కడ అనే సందేహంలో ఉన్న వారు ఏఈ కొలతలు వేస్తున్నారనడంతో నిర్ధారణ జరిగినట్లుగా భావిస్తున్నారు.

## సిఎం సహాయ నిధిలో ఎంతో మందికి లబ్ధి : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



బాధితకుటుంబానికి సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, నవంబర్ 11, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మంది బీద ప్రజలకు ఖరీదైన వైద్య సేవలు అందుతున్నాయని, చాలా మంది లబ్ధిపొందుతున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామానికి చెందిన ఎం.రంగయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బాధిత కుటుంబానికి తక్షణమే సీఎం సహాయనిధి ద్వార రూ.2.50లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... సీఎం సహాయ నిధి ప్రజలకు ఓ వరం అని ఈ సంక్షేమ పథకం ద్వార ఎంతో మంది బీద ప్రజలు నేడు మెరుగైన వైద్యం చేయించుకుంటున్నారని ఆయన అన్నారు. నియోకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి వచ్చేలా చూస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం రంగయ్య వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చించోడ్ గ్రామ టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 3 శాతం ఉన్న జనాభాకు 10 శాతం రిజర్వేషన్‌లా !

**-ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పనపై సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం**

**-చేవెళ్ల బిఎస్పి అధ్యక్షుడు రాజ మహేంద్ర వర్మ**



**మొయినాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త :** దేశంలో మూడుశాతం ఉన్న జనాభాకు 10 శాతం ఉన్న రిజర్వేషన్‌లు ఎందుకని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల కల్పన పై సుప్రింకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని చేవెళ్ల నియోజక వర్గం అసెంబ్లి బిఎస్పి అధ్యక్షులు రాజమహేంద్ర వర్మ అన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల కేంద్రంలోని హిమాయత్‌నగర్ గ్రామ పరిదిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 3 శాతం ఉన్న అగ్రకులం జనాభాకు 10శాతం రిజర్వేషన్‌లు కల్పించడమేంటని సుప్రిం కోర్టు తీర్పుపై తీవ్రంగా మండిపడ్డారు, ఈడబ్ల్యూఎస్‌లో ఎంత మంది నీరుపేదలు ఉన్నారు, ఏ కమీటివేసి తీర్మాణించారు, ఎలాంటి విచారణ జరపకుండా రిజర్వేషన్‌లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు, భారత రాజ్యాంగ ప్రకారం 50 శాతంకు మించి రిజర్వేషన్‌లు మించకుడదని రాజ్యాంగ ధర్మాసనం 1993లో తీర్పునిచ్చిందని గుర్తుచేశారు, ఎస్సి,ఎస్టీ విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు పోందడానికి 2.5 లక్షల ఆదాయం మించకుండా ఉండాలి, కాని అదే అగ్రకులాల పేదలకు మాత్రం 8 లక్షల వరకు ఆధాయం ఉండవచ్చన్న బీజేపి కుట్రను తిప్పికోట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, కోర్టులను కోరితే రిజర్వేషన్‌లు 50 శాతం మించకుండా ఉండాలని వారి గోడును పట్టింకుకోని సుప్రీంకోర్టు నేడు అగ్రకులాలకు రిజర్వేషన్‌లను కల్పించడం ఇది అగ్రకుల జడ్జీల కుట్ర అని బీఎస్పి పార్టీ ఆరోపించారు, ఇష్టాను సారంగా పంచిన రిజర్వేషన్‌లను తీవ్రంగా ఖండిస్తుందన్నారు, అగ్రకుల పేదలకు రిజర్వేషన్‌లు కావాలని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల కోరకు ఏనాడు అగ్రకులాలు ఉద్యమం చేసిన పాపాన పోలేదని కాని వారికి 3శాతం ఉన్నవారికి 10 శాతం ఇవ్వడం ఇది దేశంలోని ఎస్సి,ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు, రాజ్యాంగా విరుద్ధంగా రిజర్వేషన్‌లను కల్పించడం పై ఎస్టీ,ఎస్టీ,బీసీలు ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు, ఈ కార్యాక్రమంలో చేవెళ్ల బిఎస్పి ఉపాద్యాక్షులు అబ్రహామ్ లింకన్, బిఎస్పి మండల కన్వీనర్ చేవెళ్ల ప్రభుచరణ్, బివిఎఫ్ కన్వీనర్ విక్రమ్‌రాయ్, సోషల్ మీడియా బిఎస్పి మండల ఇన్‌చార్జ్ భాస్కర్, దర్గ ప్రసాద్ పాల్గోన్నారు,

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

**-ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**-అధికారులు గ్రామాల్లో పర్యటించాలి**

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్**



సమావేశంలో మిషన్ భగీరథ ఏఈపై అగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ

**కొడంగల్,నవంబర్ 11ప్రభాతవార్త**

గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తు ప్రత్యేక దృష్టి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ ముద్దప్ప అద్యక్షత వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారుల పనితీరుపై సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేశారు. అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అంతేగాక సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా మిషన్ భగీరథ, వ్యవసాయశాఖల అధికారులు సర్పంచ్‌లకు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతు మండలంలోని అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అధికారుల టూర్ ప్రోగ్రాంను సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏమైనా సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెస్తే స్పందించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్, ఎంపీడీఓ పాండు, వైస్ ఎంపీపీ రహమతుల్లాఖాన్, సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్‌లతో పాటు రైతు సమన్వయ సమితి అద్యక్షులు బస్వరాజ్, పంచాయతీ కార్యదర్శులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకం కింద రూ.95లక్షలతో పనులకు ప్రణాళికలు

**-సర్పంచ్ మహేందర్‌రెడ్డి**




గోధుమకుంట గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న సర్పంచ ఆకిటి మహేందర్‌రెడ్డి, పాలొనగన్న తదితరులు

**కీసర, నవంబరు 11, ప్రభాతవార్త**

గోధుమకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకం కింద 95లక్షల రూపాయలతో పలు పనులు చేపట్టటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు గోధుమకుంట సర్పంచ ఆకిటి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కీసర మండలంలోని గోధుమకుంట గ్రామపంచాయతీలో ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకం అంశంపై ప్రత్యేకంగ గ్రామసభ సర్పంచ అధ్యక్షతన జరిగింది. గ్రామ సర్పంచ ఆకిటి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 95లక్షల రూపాయలతో పలు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగ గొర్రెల షెడ్లను నిర్మాణం చేయటం, ఉపాధి హామీ కింద కూలీలకు పని కల్పించటం, హరితహారం ఓ మొక్కలు నాటటం, నాటటానికి గుంతలు తీయటం, రైతులకు కావలసిన పనులు చేపట్టనున్నట్లు వివరించారు. పలు పనులు చేపట్టటానికి తీర్మాణాలు గ్రామసభలో చేశామన్నారు. ఈ గ్రామసభలో ఎంపిఓ మంగతయారు, ఎన్‌ఆర్ఇజిఎస్ ఈసికె అర్పిత, టిఏ కె జైపాల్, ఉపసర్పంచు సోమని అంజనేయులు, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతిప్రవీణ్‌కుమార్, వార్డుసభ్యులు పి.బాలరాజుగౌడ్, శేఖర్‌కురుమ, ఎస్.ప్రేమ్‌నాథ్‌రెడ్డి, టి.సంధ్య ధశరథగౌడ్, ఎన్.పద్మయాదగిరిగౌడ్, ఎం.స్వరూప, జంగం శివయాదవ్, కోఆపష్టన్‌సభ్యులు, గ్రామపెద్దలు, జాబ్‌కార్డు కూలీలవేతనదారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రాలతో సర్పంచ్, గ్రామస్తులు

**దోమ.నవంబర్ 11 ప్రభాతవార్త :** కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని పర్గి కోర్టు అదికారులు తెలియజేశారు. శుక్రవారంనాడు దోమ మండల కేంద్రములోని ప్రదానచౌరస్తాలో పర్గికోర్టు అదికారి, దోమ సర్పంచ్ రాజిరెడ్డితో కలిసి లోక్‌అదాలత్‌కు సంబందించన కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా దోమ సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ పర్గి మున్సిఫ్ కోర్టులో ఏర్పాటు చేయబోతున్న లోక్‌లదాలత్ క్యాంపునుఅందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పెండింగ్ కేసులు, చిన్న కేసులు కోర్టు ఆవరణలో ఉచితంగా నిర్వహించడం జరుగతుందని అన్నారు. పూర్తి వివరాలను దోమ పోలిస్టేషన్‌లో, పర్గి కోర్టులో సంప్రదించి తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ గ్రామస్తులు పండుగల నర్సయ్య, వడ్ల వెంకటయ్య, తదితరులు పాల్గోన్నారు.

## చెరవులో పడి మహిళ మృతి

**మేడ్చల్, నవంబర్ 11, ప్రభాతవార్త ః** చెరవులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన చంద్రకళ (48) గృహిణి ఎవరికి చెప్పకుండ ఈ నెల 10 వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఆమెను వెతికినా కనపడలేదు. కాగా శుక్రవారం ఆమె పూడూర్ ఎర్ర చెరువులో శవమై తేలింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు ఆమె మృతదేహన్ని చెరువులో నుంచి వెళికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీని కలిసిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

**శంకర్‌పల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శశికాంత్ తెలిపారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో పాదయాత్రలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



మాచన్‌పల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

**షాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని మాచన్‌పల్లి సర్పంచ్ మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామంలో రూ.5లక్షల గ్రామపంచాయతీ నిధులతో సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో మౌలిక సదపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు కూతురు మహేందర్, చర్ల జైపాల్, కుమార్, నర్సింహ్మా, వినోద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



తుర్కపల్లిలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్‌ను అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 11, ప్రభాతవార్త**

తుర్కపల్లి గ్రామంలో మగ్గం వర్క్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్‌ను నాబార్డ్ డిడిఎం శివిశర్మ అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఐడియల్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ద్వారా నాబార్డ్ వారి సహకారంతో 15రోజుల పాటు మహిళలకు శిక్షణను ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆమె పాల్గొని సర్టిఫికెట్స్‌ను అందజేశారు. మగ్గం వర్క్‌ను రోజు ప్రాక్టీస్ చేస్తూ స్థానికంగ ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని ఆమె సూచించారు. మహిళలు ఆర్థికంగ అభివృద్ది చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎపిఎం సురేశ్‌రెడ్డి, ఐఆర్‌డిఎస్ స్వచ్ఛంధసంస్థ డైరక్టర్ కె.రాజలింగం, తుర్కపల్లి సిసి కళ, వివో లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత దంతవైద్య చికిత్స శిబిరం విజయవంతం



వైద్య శిబిరంలో పరీక్ష నిర్వహిస్తున్న వైద్యులు

**కొడంగల్,నవంబర్ 11ప్రభాతవార్త**

కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత దంత వైద్య చికిత్స శిబిరం విజయవంతమైంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీసాయి డెంటల్ కాలేజి వైద్య బృంధం అద్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాలకు చెందిన వివిధ రకాల పంటి నోప్పితో బాధపడతున్న 100మందికి ఉచితంగా పంటి పరీక్షలు నిర్వహించగా అందులో 25మందికి పంటి రంధ్రాలు నింపడం జరగిందని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యురాలు డాక్టర్ వీణా తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అద్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి దంతవైద్య చికిత్స శిబిరాన్ని ప్రారంబించగా లయన్స్‌క్లబ్ సభ్యులు, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి దాసప్పయాదవ్, సభ్యులు లోకూర్తి జయతీర్ధాచారీ, కేవీ.రాజేందర్, కట్కం శివకుమార్‌గుప్త, అశోక్‌కుమార్ కల్కర్ణి, మురారి వశిష్ట, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్‌లతో పాటు మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడి తండ్రిని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్ 11ప్రభాతవార్త**

బొంరాస్‌పేట్ మండలంలోని నాందార్‌పూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లింగన్‌పల్లి అంజనేయులు తండ్రి లింగన్‌పల్లి నర్సయ్య అనారోగ్యంతో ఇబ్బంది పడుతు సుమారు రెండు నెలలుగా హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఇంటికి వచ్చిన సందర్భంగా తెరాస మండల వర్కింగ్ ప్రసిడెంట్ కట్టెల రాములు, నాందార్‌పూర్ గ్రామ తెరాస అద్యక్షులు మాసని వెంకటయ్యాలు నర్సయ్య ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. పరిస్థితిని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి ఆసుపత్రి వైద్య ఖర్చులకు సంబందించి సీఎంఆర్ఎఫ్ కింద ఫండ్ రిలీజ్ చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శేఖర్, బోనప్ప, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో రోడ్డుకు ఇరువైపుల చెట్ల తొలగింపు

**దోమ.నవంబర్ 11 ప్రభాతవార్త :** ఉపాధిహామి పథకంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని దోమ మండలసర్పంచ్‌ల సంఘం అద్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం దోమ నుండి పర్గి వెళ్ళె బిటి రోడ్డుకు మలుపులు, ఇరువైల ఉన్న ముళ్ళపొదల తొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఉపాదిహామిపథకంలో వృదా పనులు చెయ్యకుండా, కూలీల చేత ప్రజలందరికి ఉపయోగపడే పనులకు ప్రాదాన్యత ఇవ్వాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపుల చెట్లు పొదలు ఉన్నందున ప్రయాణికులకు ఎదురుగా వస్తున్న వాహనం కనిపించకపోవడంతోప్రమాదాలకు గురి ఆవుతున్నారని అన్నారు. చెట్ల తొలగింపు పనులు చెపట్టితే ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. అందుకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని ఉపాదిహామి సిబ్బంది, పీల్డ్‌అసిస్టెంట్లు, చెట్ల తొలగింపుపనులు ముందుగా చెపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దోమ పీల్డ్‌అసిస్టెంట్లు రాములు, నర్సిములు కూలీలు, పాల్గోన్నారు.



చెట్లను తొలగింపు పరిశీలిస్తున్న రాజిరెడ్డి

